# 'ఆమె నవ్వింది'

-నందివాడ నిర్మల శాంతకుమారి.

నేనెక్కవలసిన బస్సు రావటానికి ఇంకా గంట టైముంది. కాలక్షేపం కోసం సితార తిరగేస్తూ కూర్చున్నాను. ప్రయాణీకుల సందడితో బస్టాండు కల కల్లాడుతోంది.

నేను సితారలో మునిగిపోయాను. సరిగ్గా అప్పుడే..

నవ్వు వినిపించింది.

తలెత్తి చూశాను.

ఆమె నవ్వుతోంది.

పడీ, పడీ నవ్వుతోంది.

శూన్యంలోకి చూస్తూ నవ్వుతోంది. పరిసరాలు మర్చిపోయి నవ్వుతోంది. నోరంతా తెరచి విరగబడి మరీ నవ్వుతోంది.

నాకెందుకో ఆ నవ్వు అసహజమనిపించింది. కావాలని నవ్వుతోన్నట్లుంది. ఒకసారి ఆమెవంక నిశితంగా చూశాను. ఆమె ఎవరినీ గమనించకుండా ఎటో చూస్తూ నవ్వుతోంది. బహుశా గుడ్డిదేమో...

కానీ నవ్వుకు కారణం... పిచ్చిది కూడానా?

జనం వింతగా ఆమె చుట్టూ చేరారు. రకరకాల వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి.

జనంలో ఆకలి చూపులు ఎక్కువగా కనిపించాయి, తమ, తమ దాహాన్ని కళ్లలోనే నిలుపుకుని వీక్షిస్తున్నారు. అది వారి తప్పు కాదు...

స్థానభ్రంశం చెందిన ఆమె పైటది.

చిరిగిన జాకెట్ నుంచి చెట్టు కొమ్మల చాటునుంచి తొంగి చూసే వెన్నెల మాదిరిగా కనబడే ఆమె పసిమిఛాయది.

బయటకు రాలేక ఉక్కిరిబిక్కిరవుతోన్న ఆమె కుచద్వయం, ఆమె పదహారేళ్ళ ప్రాయం జనం నిలబడి పోవటానికి కారణం.

ఆమె జడలో వాడిన మల్లెల దండ జంధ్యాల గారి పుష్ప విలాపం గుర్తుకు తెస్తోంది.

ఆమె అందం సహజమైనది!

నేను అంత వరకూ ఆమె తోటి పాసింజరేమో అనుకున్నాను. హఠాత్తుగా, అకారణమైన ఆ నవ్వు, ఆమెను ఏరకంగా ఊహించాలో అర్థం కాలేదు.

పాపం పన్నెండేళ్ళ పిల్లవాడు ఆమెని చూడాలని అభిలాష కాబోలు చుట్టూరా తిరుగుతూ, ఆమెను చుట్టు ముట్టిన జనం మధ్యలో దూరుతూ, నానా అవస్థ పడుతున్నాడు. నాకు నవ్వొచ్చింది. ఆ పిల్లవాడి ఆతృతకి.

ఆ కుర్రవాడు గభాల్న లేచి సంతోషంగా ఈల వేసుకుంటూ వెళ్ళిపోయాడు.

వాడి ప్రవర్తన నాకు వింతగా తోచింది.

సరిగ్గా అప్పుడే..

ఆమె నవ్వు ఆగిపోయింది.



ఆమె కనబడటానికి అంతగా శ్రమించవలసిన అవసరంలేదు.. అయినా వాడు ఒకచోట నిలబడక అటూ ఇటూ తిరుగుతున్నాడు.కాసేపటికి నా పక్కకు వచ్చి కూర్చున్నాడు.

నేను మళ్ళీ ఆమె వంక చూశాను. ఆమె ఇంకా నవ్వుతూనే ఉంది.

ఇంకారాని బస్సుకోసం అసహనంగా టైం వంక చూసుకున్నాన్ను. బస్సు రావడానికింకా కొంచెం టైం ఉంది. సితారలో పేజీలు తిప్పసాగాను.

చుట్టూ చూసి సిగ్గుపడిపోయింది. నిద్రలోంచి లేచిన దానిలా పైట సర్దుకుని గబగబా ఎటో వెళ్ళిపోయింది.

నా బస్సు రావటంతో నేనెక్కికూర్చున్నాను. టికెట్ తీద్దామని పర్సుకోసం జేబులో చేయిపెట్టాను. ఖాళీ జేబు వెక్కిరించింది... ఆమె నవ్వులా.

బహుశా ఇలాంటి పరిస్థితే చాలా మందికి ఎదురై ఉండొచ్చు!

★